# చెప్పేటందుకే... నీతులు ఉన్నాయి

బి. మాణిక్యరావు



బ్యాంక్ ట్రైనింగ్ మీద పూనా తప్పనిసరిగా నేను వెళ్ళవలసి వచ్చింది. వేసవికాలం కావడం వల్ల ఫస్ట్ క్లాస్‌లో కాని, ఏ.సీ. టూటైర్ కంపార్ట్‌మెంట్‌లో కాని రిజర్వేషన్ దొరకలేదు. విధి లేక సెకండ్ క్లాసులో ప్రయాణించవలసివచ్చింది.

కడపకి కన్యాకుమారి - బొంబాయి రైలు సరైన సమయానికి వచ్చింది. 'ఆహా! ఏమి నా భాగ్యము!' అనుకుంటూ రైలు ఎక్కాను. నా బెర్త్ నా కోసం ఎదురు చూస్తుందని ఆశిస్తూ కంపార్ట్‌మెంట్‌లో ఎక్కిన నాకు అరంభంలోనే నిరాశ ఎదురైంది. కారణం పిల్లలతో ఒకావిడ నా బెర్త్ మీద కూర్చుని ఉంది. 'ఇదేవిట్రా ఈ గొడవ!' అనుకుంటూండగా నా అదృష్టం కొద్దీ టిక్కెట్ ఇన్‌స్పెక్టర్ అటుగా వచ్చాడు. నా సమస్య ఆయనతో చెప్పాను.

"ఓ! అదా! ఆవిడ త్రివేండ్రం నుంచి వస్తున్నది. కడప వరకు రిజర్వేషన్ ఉంది. తర్వాత బొంబాయి దాకా లేదు. ఇది కడప కోటా బెర్త్ కాబట్టి మీకు రిజర్వేషన్ ఇచ్చారు. ఎటూ కంపార్ట్‌మెంట్‌లో ఇప్పటిదాకా ఉంది కదా! ఇప్పుడు ఆవిడ ఎక్కడికి వెళ్తుంది? ఇలాంటివి రోజూ మామూలే! ఎలాగో సర్దుకోండి" అన్నాడు టి.టి.

నాకు బాగా కోపం వచ్చింది.

"ఇలా సర్దుకుపోవడం ఎలా? నేను టికెట్లు రిజర్వ్ చేయించుకున్నది హాయిగా ప్రయాణం చేయడానికి. ఇలా సర్దుకుపోవడానికి కాదు. అందరికీ ఇబ్బంది కదా! అయినా మీరు టి.టి. అయి ఉండీ ఇలా సర్దుకుపొండి అంటూ సలహా ఇవ్వడం ఏమీ బాగాలేదు. మీ డ్యూటీ మీరు చేస్తున్నట్లు కాదు" అని రెట్టించాను.

ఆయన తిరిగి నోరు విప్పేలోగా పక్కన ఉన్న ప్రయాణికులు టి.టి.ని సమర్థించడం మొదలుపెట్టారు.

"అయ్యో! మీరు రెగ్యులర్‌గా రైలు ప్రయాణం చేస్తున్నట్లు లేరు. ఇలా సర్దుకుపోవడం మామూలైపోయింది. ఇప్పుడు మీరు చూడండి, ఆవిడ పిల్లలతో ఒక్కతే ప్రయాణం చేస్తున్నది. రూల్స్ ప్రకారం ఆవిడ జనరల్ కంపార్ట్‌మెంట్‌లో ప్రయాణించాలి. కాని మీరు మానవతా దృక్పథంతో ఆలోచించండి - రిజర్వ్‌డ్ కంపార్ట్‌మెంట్‌లోనే ఇలా ఉంటే, ఇక జనరల్ కంపార్ట్‌మెంట్ ఎలా ఉంటుందో ఊహించుకోండి! తప్పదు, మనం చూసీ చూడనట్లు సర్దుకుపోవాలి. ఇలాంటివి ఒకరూ, ఇద్దరూ అయితే టి.టి. గారు దింపేయగలరు కాని అన్నీ ఇలాంటి కేసులైతే ఆయన మాత్రం - మానవమాత్రుడు - ఏమి చేయగలడు?"

"పగలు కాబట్టి సర్దుక్కూర్చుంటాను. మరి రాత్రికి ఎలా?" అన్నాను నేను అమాయకంగా.

"భలేవారే! మీ బెర్త్‌లో మీరు నిరభ్యంతరంగా పడుకోవచ్చు. వాళ్ళు కింద దుప్పటి పరుస్తారులెండి!"

ఇక నేను మాట్లాడలేకపోయాను.

ఇంతలోనే గుత్తి స్టేషన్ వచ్చింది. అక్కడ కూడా చాలామంది మా కంపార్ట్‌మెంట్‌లోకి ఎక్కారు. ఎక్కినవాళ్ళు సీట్లలో కూర్చోడానికి ప్రయత్నిస్తున్నారు. రిజర్వుడు బెర్త్‌లు ఉన్నవాళ్ళు ఏమీ మాట్లాడకుండా వాళ్ళకి చోటు ఇస్తున్నారు.

నాకు మతిపోయింది. ఇంతలో ఒకాయన ఒక స్త్రీ, చంకలో పిల్ల - వాళ్ళను తీసుకువచ్చి నా పక్క సీటులో కూర్చోబెడుతున్నాడు.

"ఇది రిజర్వ్‌డ్ బెర్త్! మీరు ఆవిడని ఎలా కూర్చోబెడుతున్నారు?" అని అడిగాను నేను.

"ఇది నా బెర్త్, నా ఇష్టం! నేను ఎవరినైనా కూర్చోబెడతాను!" అన్నాడు.

"అదేమిటి, సార్! మీ బెర్త్ అయితే మీరు కూర్చోవాలి కాని వేరే వాళ్ళని కూర్చోబెడితే ఎలాగ? మరి మీరు ఎక్కడ కూర్చుంటారు?" అన్నాను నేను.

"అది మీ కనవసరం!" [illegible]

ఇలా ఒకరి తర్వాత ఒకరు నన్ను మాటలతో బాదేస్తుంటే నా నోరు పెగలలేదు.

అసహ్యించుకుంటున్నట్లు చూసి ఆవిడని ఆ సీట్లో కూర్చోమని తను వెళ్ళిపోయాడు.

ముగ్గురు కూర్చోవలసిన చోట ఇప్పటికే ఆరుగురయ్యారు.

ఇంతలో మరొకతను వచ్చి, "కొంచెం సర్దుకోండి! గుంతకల్ దాకానే!" అని ఒక వెకిలి నవ్వు నవ్వి నన్ను తోసి, కూర్చోబోయాడు.

నాకు ఒళ్ళు మండి, "అయ్యా! నేను పూనాదాకా - అంటే ఇంకా పద్దెనిమిది గంటలు రైలులో ఉండాలి. మీరు కేవలం గంటసేపే! పైగా మీకు తెలుసో, లేదో ఇది రిజర్వ్‌డ్ కంపార్ట్‌మెంట్. ఇలా సర్దుకుపోతుంటే పూనా వెళ్ళేసరికి మా ఒళ్ళు హూనమవడం ఖాయం!" అన్నాను.

"ఏందయ్యా! కడప నుంచి చూస్తున్నా! ప్రతిసారీ రిజర్వ్‌డ్ కంపార్ట్‌మెంట్ అని రామనామ స్మరణ చేస్తున్నావు? ఇదేమన్నా నీ బాబు సొమ్మా? రిజర్వేషన్ రాత్రి మీరు పడుకోడానికే! పగలెవరైనా కంపార్ట్‌మెంట్‌లో కూర్చోవచ్చు. మేమూ ఊరికే ప్రయాణం చేయడంలా! నీలాగే మేమూ డబ్బులు చెల్లించి టిక్కెట్లు కొన్నాం!" అని నా ఎదురుగా కూర్చున్నాయన విరుచుకుపడ్డాడు.

మిగతా వాళ్ళు కూడా ఆయన్ని సమర్థిస్తున్నారు. నాలా బెర్త్ రిజర్వ్ చేయించుకున్న ఒక్కడు కూడా నన్ను సమర్థించలేదు. పైగా, "పోనీలెండి! ఎందుకొచ్చిన గొడవ! ఎలాగో సర్దుకుపోదాం" అని సలహా పారేశారు.

ఏమీ చేయలేని పరిస్థితి!

[illegible] గుంతకల్ స్టేషన్‌లో రైలు దిగి, రైలు [illegible] వెళ్ళి పరిస్థితి

వివరించాను - ఆయన ఏమైనా సహాయం చేయగలడన్న ఆశతో.

"సార్! మీ బాధ నాకు అర్థమైంది. కాని ఈ రాయలసీమలో పరిస్థితి ఇంతే! గుంతకల్ దాకానే ఇలా. ఇకపై మీకు ఇలాంటి బాధ ఉండదు.



మారిన పరిస్థితులతో మనమూ మారాలి, సర్దుకుపోవాలి. ఇలాంటి అనుభవం మీకు ఈ కొంచెంసేపే. రేపు రైలు దిగగానే ఇదంతా మీరు మర్చిపోతారు. మాకు రోజూ ఎదురయ్యే పరిస్థితి ఇది. మీలా రోజూ ఎవరో ఒకరు మమ్మల్ని కలవడం, ఫిర్యాదు ఇవ్వడం మామూలే. రిజర్వ్‌డ్ కంపార్ట్‌మెంట్‌లో ఎక్కకూడదు అని సామాన్య జనానికి నచ్చచెప్పే స్థితిలో మేము - అంటే మా టి.టి.లు - లేము. ఇది మేము సిగ్గుపడవలసిన విషయం. కాని మేము ఏమీ చేయలేకపోతున్నాం. సారీ! ఎలాగో సర్దుకుపోవలసిందే!"

ఎంతో ఆశతో ఉన్న నాకు పూర్తి దిగ్భ్రాంతి కలిగింది.

వచ్చి కంపార్ట్‌మెంట్‌లో కూర్చున్నాను. లోపల ఏదో చేయాలనే తపన. ఏమీ చేయలేని పరిస్థితి. రేపు పూనా వెళ్లాక సాయంకాలాలు పని ఏమీ ఉండదు కదా! రెండు మూడు పేపర్లకి వివరంగా ఉత్తరాలు రాయాలని, రైల్వే బోర్డుకి, రైల్వేమంత్రికి పరిస్థితిని వివరిస్తూ, చక్కబరచమని విజ్ఞప్తి పత్రం రాయాలని నిర్ణయాలు తీసుకున్నాను.

[డిసెంబరు 25న చార్లీచాప్లిన్ వర్థంతి సందర్భంగా]

# నిజమైన హాస్యం అందించిన చార్లీ చాప్లిన్



"చార్లీ చాప్లిన్" 1889 ఏప్రిల్ 16వ తేదీన లండన్‌లోని ఒక మురికివాడలో జన్మించాడు. చాప్లిన్ తల్లి, తండ్రి ఇద్దరికీ నాటకాలే వృత్తి. అందువల్ల నాటక కళ చిన్నప్పుడే అబ్బింది. ఊహ తెలిసినప్పటి నుండి తల్లి అనురాగమే గాని తండ్రి ప్రేమ ఎరుగడు.

చాప్లిన్‌ను ఏడేళ్ల వయస్సులో స్కూలులో చేర్పించింది. అప్పుడు వాళ్ల పాఠశాలలో క్రిస్టమస్ సందర్భంగా పిల్లలు 'సిండ్రిల్లా' నాటకం వేశారు. అందులో ఒక పాత్ర వేయడానికి చాప్లిన్ చాలా ఉబలాటపడ్డాడు. కాని అతనికి అవకాశం లభించలేదు. ఇంతలో తల్లి తనకు నేర్పిన 'మిస్ ప్రిస్సిల్లాస్ క్యాట్' అనే ఒక హాస్య భరితమైన పాటను స్నేహితునికి వినిపిస్తుండగా వాళ్ల టీచర్ తలుపు చాటు నుండి విని పొట్ట చెక్కలయ్యేటట్లు నవ్వుకున్నాడు. అది మొదలు ప్రతి రోజూ చాప్లిన్ చేత ప్రతి క్లాసులోనూ ఆ పాట పాడించి అందరిని నవ్వించడం ప్రారంభించారు. దాంతో చాప్లిన్ ఆ స్కూల్ పిల్లల్లో హీరో అయిపోయాడు. అతను స్టేజీ ఎక్కి ప్రదర్శన ఇవ్వడం అదే మొదటిసారి.

చాప్లిన్ బాల్యంలో తల్లితో కలిసి లండన్‌లోని కెన్నింగ్‌టన్ రోడ్డులో ఒక కబేళా దగ్గర చిన్న గదిలో కొన్నాళ్లు అద్దెకున్నాడు. కబేళాకు రోజూ గొర్రెలు తోలుకుపోయి వధించేవారు. ఒక రోజు ఒక గొర్రె పిల్ల తప్పించుకుని పారిపోయి వీథుల్లో చెంగు చెంగున దూకుతూ వారికి దొరకకుండా ముప్పు తిప్పలు పెట్టింది. ఆ దృశ్యం ఎంతో వినోదం కలిగించింది. కాని చివరికి ఆ గొర్రె పిల్ల పట్టుబడటంతో అంతసేపూ వినోదభరితమైన అయన హృదయం, ఆ గొర్రెపిల్లను చంపుతారన్న భావం రావడంతోనే జాలితో నిండిపోయింది. ఏడ్చుకుంటూ తల్లి దగ్గరికి పరుగెత్తుకుపోయాడు. తరువాత తన చిత్రంలో హాస్య కరుణ రసాలు ఆ విధంగా ప్రదర్శిత మవడానికి కారణం కావచ్చునని అయన చెప్పాడు. తన తల్లి బోధించిన క్రీస్తు బోధనలతో తన జీవితంలో జీవిత వాస్తవాలు తెలుసుకున్నాడు.

అనేక చిత్రాల్లో నటించడం జరిగింది. సినిమాలలో భిన్న విభిన్న పాత్రలలో జీవించాడు. నిజ జీవితంలో అనేక కష్టాలను ఎదుర్కోవటం, పోరాటంలో విఫలమైనా చిరునవ్వుతో స్వీకరించి భవిష్యత్తులో మంచి కలుగుతుందన్న ఆశతో సాగిపోవటం అనేది చార్లీ చాప్లిన్ చిత్రాల ద్వారా ఆయన మనకందించిన సందేశం.

ముఖ్యంగా ఎన్నో విచిత్రమైనటువంటి సంఘటనలు ఈయన జీవితంలో జరిగాయి. ప్రముఖ నాటక రచయిత యూజిన్ ఓనీల్ కుమార్తె ఊనా ఓనీల్. ఈమె వయస్సు 19 ఏళ్లు. అప్పుడు చాప్లిన్ వయస్సు 54 ఏళ్లు. వివాహం చేసుకుని ఆమెతోనే ఆయన జీవితాంతం కాపురం చేసి ఎనిమిది మంది పిల్లల్ని కన్నాడు.

చార్లీ చాప్లిన్ ఈ పేరు వినగానే వదులైన సంచుల్లాటి ప్యాంటు ఇరుకైన కోటు, పాదాలకు మించిన పెద్ద బూట్లు నెత్తి మీద చిన్న టోపీ, ఫ్రెంచ్ కట్ మీసాలు, చేతిలో వంకీ కర్ర, అమాయకపు చూపులు, వంకర టింకర నడకలతో కడుపుబ్బ నవ్వించే హావభావాలు ప్రదర్శించే వ్యక్తి - ఒక గొప్ప రోజున అంటే 1977 డిసెంబరు 25న ఈ ప్రపంచాన్ని శాశ్వతంగా విడిచిన రోజు, అదే రోజు క్రీస్తు జన్మించిన రోజు కావటం. ఇప్పటికి 104 సంవత్సరాలు నిండినా, ప్రపంచమంతటా ఈయన రూపం, పేరు ప్రజల హృదయాలకు హత్తుకుపోయి దశబ్దాలు గడిచినా నేటికీ సజీవంగా నిలిచిపోయిన మహా హాస్యపు నటన కలిగిన వ్యక్తి చార్లీ చాప్లిన్!

జీవిత సత్యాలను అందించేదే నిజమైన హాస్యం, అదే చార్లీ చాప్లిన్ ఉత్తమోత్తమ కళ!

ఏ.రామమూర్తి [నల్లగొండ]

తర్వాత ఎన్నో స్టేషన్‌లు వచ్చాయి. ప్రయాణికులు ఎక్కుతున్నారు, దిగుతున్నారు. ఎవరికీ 'ఇది రిజర్వ్‌డ్ కంపార్ట్‌మెంట్' అన్న ధ్యాసే లేదు. నేను కూడా ఈ పది గంటల ప్రయాణానికే ఈ పరిస్థితికి అలవాటుపడ్డాను. తర్వాత ఎవరు నా పక్కన కూర్చున్నా అవరోధించలేదు.

రాత్రికి నా బెర్త్‌లో నేను పడుకున్నాను. దీని కెవరూ అడ్డు తగలనందుకు నిజంగా చాలా సంతోషించాను.

పొద్దున ఏడుగంటలకు పూనా చేరాను. ట్రైనింగ్ కాలేజీకి వెళ్లి గది తీసుకుని పదికల్లా క్లాసుకి హాజరయ్యాను.

మధ్యాహ్నం భోజనాల సమయంలో నాతోపాటు ట్రైనింగ్‌కి వచ్చిన వాళ్లతో నా రైలు ప్రయాణ అనుభవాలు చెప్పాను. వాళ్లు కూడా తమకు ఇలాంటి అనుభవమే ఎదురయిందని చెప్పారు.

బీహార్ రాష్ట్రం నుంచి వచ్చిన ఒకాయన - "మీ సౌత్‌లో ఇంకా నయం! మా నార్త్‌లో ఇంకా అన్యాయం! కనీసం బెర్త్‌లో పడుకోనివ్వరు, సార్! దీనికి తోడు దొంగల బెడద ఎక్కువ" అన్నాడు.

"మరైతే ఇలాంటి విషయాల్లో ప్రభుత్వం పూనుకుని ఏదైనా చేయాలి. రిజర్వ్‌డ్ కంపార్ట్‌మెంట్‌లో పోలీసు సిబ్బందిని తప్పనిసరిగా' కాపలా ఉంచి రిజర్వ్ చేయించుకున్న ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా చూడాలి ..." - ఇలా ఓ చిన్నసైజు ఉపన్యాసం ఇచ్చాను.

అందరూ నే నన్న మాటలకి తల లూపారు. నా మనోభావాలని అందరికీ చెప్పుకున్నాక నాలోని తపన కొంత చల్లారింది.

ఆ సాయంకాలం పూనా స్టేషన్‌కి వెళ్లాను - తిరుగు ప్రయాణానికి టిక్కెట్లు రిజర్వ్ చేయడానికి. కడప వైపు వచ్చే ఏ రైలుకీ రిజర్వేషన్ దొరకలేదు. 'వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్నా పరవాలేదు' అని ధైర్యంగా చెప్పి టిక్కెట్లు కొన్నాను. 'ఇంకా నెల రోజుల సమయం ఉంది కదా, అప్పటికి కన్‌ఫర్మ్ కాదా' అనే ధీమాతో.

మధ్యలో ఒకటి రెండుసార్లు పేపర్‌కీ, రైల్వే మంత్రికీ ఉత్తరాలు రాయాలని కూర్చున్నాను కాని నాలుగైదు వాక్యాలకన్నా ముందుకు పోలేదు. ఒకటి రెండుసార్లు నాలో నేను తర్కించుకున్నాను - 'అందరికీ లేని దురద నా కెందుకు? ఇలాంటి విషయాల్లో ఎవరూ ఏమీ చేయరు. నోరు మూసుకుని కూర్చుంటే పోలేదా!' అని.

తిరుగు ప్రయాణం రోజు రానే వచ్చింది. నా టిక్కెట్లు కన్‌ఫర్మ్ కాలేదు. వెయిటింగ్ లిస్ట్‌లోనే ఉంది.

అయినా ధైర్యంగా రిజర్వ్‌డ్ కంపార్ట్‌మెంట్ ఎక్కి లగేజి సర్ది వేరే ఎవరో రిజర్వు చేసుకున్న సీటులో కూర్చున్నాను.

నెల కిందట ఇలా రైలు ఎక్కిన వారి మీద నా ఏవగింపు, విసుగుదల ఏదీ నాకు ఆ నిముషం గుర్తు రాలేదు.

కారణం - నేనూ భారతీయుణ్నే కదా!

భారతీయ రైల్వే మన అందరి సంపదా కదా!

★